
కథ

ఆ రోజు ఆదివారం. పొద్దున్నే తాపీగా కూర్చుని దినపత్రిక చదువుకుంటున్నాడు మోహన్. అతడి భార్య ఉష వంటింట్లో ఏదో పని చేసుకుంటోంది. పిల్లలిద్దరూ వరండాలో ఆడుకుంటున్నారు. దగ్గువల్ల రాత్రి సరిగా నిద్రలేకపోవడంతో మోహన్ ముసలితల్లి మీనాక్షమ్మ ఇంకా నిద్రలేవలేదు. ఆదివారం అనుబంధం చదువుతున్న మోహన్... "ఉషా, ఓ అరకప్పు కాఫీ ఇస్తావా?" అంటూ కేకేశాడు.

# వారఫలం

శంకర్‌నాగ్



కొన్ని నిమిషాల తర్వాత ఉష కాఫీ కప్పుతో వచ్చింది.

ఆ కప్పు నందుకుని, కొద్దికొద్దిగా కాఫీ తాగుతూ..."ఈసారి వారఫలాలు బాగున్నా యోయ్! నా జీవితంలో సంభవించే ఏదో మార్పు ఈ వారంతో ప్రారంభ మవుతుందట! ఏమై ఉండవచ్చంటావ్?" అని భార్యని అడిగాడు మోహన్.



ఎన్నడూ వారఫలాన్ని పెద్దగా పట్టించుకోని భర్త, ఈ రోజు ప్రత్యేకించి చదవడమేకాక వాటిని తనకి అన్వయించుకోవడం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది. అయినా ఆశ్చర్యాన్ని దాచుకుంటూ... "ఏముంది, మీ ఉద్యోగం పర్మనెంట్ అవుతుందేమో" అని అంది.

"అంతేనంటావా" అంటూ ఖాళీ కప్పును ఆమె చేతి కందించాడు.

దాన్ని తీసుకుని ఆమె లోపలికి వెళ్లిపోయింది.

వర్తమానం ఎలా ఉన్నా, భవిష్యత్తు బాగుంటుందంటే మహా ఆనంద పడిపోయే అల్పసంతోషులు సగటు మనుషులు!

మోహన్ రైల్వేశాఖలో స్టెనోగా పని చేస్తున్నాడు. అతడు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా, అతడి తండ్రి చనిపోయాడు. అప్పట్లో ఆయన రైల్వే వర్క్ షాపులో పనిచేసేవాడు. తండ్రి సర్వీసులో ఉండగానే చనిపోవడంతో రైల్వేశాఖ జాలితో మోహన్‌కు ఉద్యోగం ఇచ్చింది. కాకపోతే అప్పటి అతని విద్యార్హతలను బట్టి వర్క్‌షాపులో కళాసీగా పోస్టింగ్ ఇచ్చారు. ఉద్యోగంలో చేరిన తర్వాత మోహన్ టైపు, షార్టుహాండ్ పాసు అయ్యాడు. అతడి అదనపు అర్హతలను గుర్తించిన ఓ పై అధికారి, మోహన్‌ని స్టెనోగా నియమించమని రైల్వేశాఖ ఉన్నతాధికారులకు సిఫార్సు చేశాడు. ఆ తర్వాత, ఓ ఏడాదికి మోహన్‌కు టెంపరరీ స్టెనోగా డివిజనల్ ఆఫీసులో పోస్టింగ్ వచ్చింది. కాలం గడిచే కొద్దీ మోహన్ పని విషయంలో కచ్చితమైన మనిషి గా, విశ్వసనీయుడిగా పేరు పొందాడు. అతడు ప్రైవేటుగా డిగ్రీకూడా పాసయ్యాడు. ఆ తర్వాత పెళ్లై ఇద్దరు పిల్లలు పుట్టినా, అతడి ఉద్యోగం పర్మనెంట్ కాలేదు. పదేళ్లు గడిచిపోయాయి.

❋ ❋ ❋

మర్నాడు ఆఫీసులో భోజన విరామ సమయంలో మోహన్, అతడి సహోద్యోగులు కూర్చుని మాట్లాడుకుంటూ అన్నం తింటున్నారు. రాజకీయాలు, క్రీడలు తర్వాత వాళ్ల చర్చ ఆర్థిక సంస్కరణల పైకి మళ్లింది.

"ఈ రోజు పేపరులో చదివాను. కిందటి ఏడాదితో పోలిస్తే, మన దేశ ఆర్థిక వృద్ధిరేటు 1.5 శాతం పెరిగిందట. దేశంలోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయట. మన దేశంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా బాగా పెరిగాయట." చెప్పాడు మోహన్.

"నిజమే! 1991 నాటికి, ఇప్పటికీ ఎంత తేడా? ఆ రోజుల్లో మనం మన బంగారాన్ని విదేశాలకు తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితి ఎంతో మెరుగైంది. ఇదంతా ఆర్థిక సంస్కరణల ఫలితమే! దేశంలో అమలవుతున్న సంస్కరణలు సత్ఫలితాల నిస్తున్నా యనడానికి ఇదో ఉదాహరణ..." అన్నాడు గిరి.

"దేశం ఎంతగా అభివృద్ధి చెందుతోం దనుకుంటున్నారు? సెల్‌ఫోన్లు, కార్లు, క్రెడిట్ కార్డులు, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్... వంటివి మన లాంటి మధ్యతరగతి వాళ్లకి కూడా అందుబాటు లోకి వచ్చాయి. మన జీవనశైలే మారిపోయింది" అన్నాడు గ్రేడ్-సి స్టెనోగ్రాఫర్ రమణ.

"మీ అభిప్రాయాలతో నేను ఏకీభవించను! మీరు సంస్కరణల ఒక పార్శ్వాన్నే చూస్తున్నారు. రెండోవైపు గమనించడం లేదు. ఉదారీకరణ, ప్రైవేటీకరణవల్ల సామాన్యుడు ఎంతగా నష్టపోతున్నాడో మీరు గ్రహించడం లేదు" అన్నాడు మురారి.

"ఏవిధంగా?" ప్రశ్నించాడు గిరి.

"ప్రైవేటీకరణ వల్ల కీలకమైన రంగాలలో ప్రభుత్వం పెట్టుబడులను ఉపసంహరించు కుంటుంది. లాభం రానిచోట ప్రైవేటు రంగం పెట్టుబడులు పెట్టదు. దాంతో ఇప్పటిదాక కొన్ని రంగాలలో లభిస్తున్న సేవలు ఇకపై లభించవు" అన్నాడు మురారి. మళ్లీ తనే మాట్లాడుతూ, "ప్రభుత్వ నియంత్రణ లేకపోతే ధరలు అందుబాటులో ఉండవు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. దాంతో దేశ ఆర్థిక పరిస్థితి కుంటుబడుతుంది" అన్నాడు.

"సంస్కరణలు అమలు చేసి ఆర్థికంగా వృద్ధి చెందిన దేశాల మాటేమిటి? సంస్కరణల వల్ల ఉపయోగాలు లేవంటావా?" ప్రశ్నించాడు గిరి.

"గిరి! ఒక్కసారి అర్జెంటీనా దేశం ఉదంతాన్ని గుర్తుచేసుకో! విస్తృతమైన సంస్కరణలు అమలు చేసిన ఆ దేశంలో ఆర్థిక వ్యవస్థ ఎలా చిన్నాభిన్నమైందో నీకు తెలిసే ఉంటుంది. సంస్కరణలు ధనవంతులని మరింత ధనవంతులుగాను, పేదవారిని మరింత పేద వారిగాను మారుస్తున్నాయి. ఇందాక మోహన్ అన్నాడు దేశంలో విదేశీ పెట్టుబడులు పెరిగాయని! కాని ఆ పెట్టుబడులన్నీ ఎక్కడికి పోతున్నాయి? మహానగరాలలోకే! అందులోను ఐ.టి., టెలికాం రంగాలలోకే! విద్య, ఆరోగ్యం వంటి మౌలికరంగాలలో పెట్టుబడులేవి? గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఏ దేశమైనా పెట్టు బడులు పెడుతోందా? ప్రభుత్వ ఉద్యోగాలలో కోత విధించారు. కొత్త నియామకాలు లేవు. ప్రైవేటు రంగంలో తీవ్రమైన పోటీ. పైగా శ్రమదోపిడి. ఒక్కడిచేత ఇద్దరి పని చేయించు కుంటారు. ప్రభుత్వోద్యోగాలు అసలు లేక, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు తక్కువై యువత ఎంత నిరాశకు గురవుతున్నారో కదా..."

## ఎంత నేర్చింది!

అనుకుంటున్నారు బాలీవుడ్‌లో రాణీముఖర్జీని గురించి. 'గులామ్' తరువాత సింగిల్ హీరోయిన్‌గా చేసి హిట్టయిన చిత్రాలేవీ లేవు కానీ, దర్శకనిర్మాతలతో సఖ్యంగా వుంటూ, బోలెడన్ని చిత్రాలు తనకొచ్చేలా చేసుకోవటంలో మాత్రం రాణి సూపర్ హిట్టని చెప్పుకుంటున్నారు. కరణ్ జోహార్ నుంచి సుభాష్ ఘై వరకూ అందరు దర్శకుల మీద ఏం మత్తు మందు జల్లుతుందో కానీ, రాణికి తమ చిత్రాల్లో 'జబర్దస్త్' పాత్రలిస్తారు వాళ్లు. ఇప్పుడైతే రాణి, "బిగ్ బీ అమితాభ్ బచ్చన్ అంత హాండ్సమ్ వ్యక్తిని నేనింతదాకా ఎక్కడా చూళ్లేదు తెలుసా? ఆయన్ను చూస్తుంటే నాకేదేదో అవుతుంది సుమా!" అంటూ తిరుగుతూందిట. జనాన్ని పటాయించటం రాణికి తెలిసినట్లు మరొకరికి తెలీదని జనం గుసగుసలు.

ఎన్.

విశ్లేషించాడు మురారి.

"అవునవును! ఆ మధ్య పేపర్లోకూడా వచ్చింది. ఇంజనీరింగ్ పాసైన వాళ్లు నెలకి పదిహేనువందల రూపాయలకీ, రెండువేలకీ గుమస్తా పని చేయడానికికూడా సిద్ధమయ్యారట..." పాత వార్తల్ని జ్ఞాపకం చేసుకుంటూ చెప్పాడు మోహన్.

"మా అబ్బాయి ఎం.సి.ఏ. పాసయి ఖాళీగా ఉన్నాడు. కంప్యూటర్ కోర్సు చదివిస్తే బోలెడు సంపాదించవచ్చని అన్నారు. లక్షలు పోసి చదివించాం కానీ, ఏం ఉపయోగం లేకపోయింది." తన బాధ వెళ్లబోసుకుంది సరోజ.

"ఓ పక్క ధరలు మండిపోతున్నాయా, ఇది కాక బస్‌ఛార్జీలు, కరెంట్ ఛార్జీలు పెంచేశారు. పోస్టల్ సేవింగ్స్ పైన ఇచ్చే వడ్డీ తగ్గిపోయింది. ఒక్క జీతంలో బ్రతకడం కష్టమైపోతోంది." వాపోయాడు రమణ.

"ఇది విన్నారా. మన వర్క్‌షాపును కూడా ప్రైవేటు పరం చేస్తారట. ఈ మధ్య ఢిల్లీ వెళ్లొచ్చిన మనవాళ్లు చెప్పారు" అంది సరోజ.

"ఈ వార్తలు నేనూ విన్నాను. మిగులు సిబ్బందిని తీసేస్తారట. ముందు ముందు, డి.ఎ., పెన్షన్‌కూడా ఉండవట. మన ఉద్యోగాలు ఉంటాయో, ఊడతాయో తెలియటం లేదు" అన్నాడు మురారి.

"పోనీ, ప్రస్తుతం అమలు చేస్తున్న సంస్కరణలనుంచి ఉపసంహరించుకోవచ్చు కదా?" అడిగాడు రమణ.

"ఈ దశలో సాధ్యం కాకపోవచ్చు. ఒకవేళ సంస్కరణలు నిలిపేస్తే, దాని పర్యవసానం మరింత తీవ్రంగా ఉండొచ్చు. రోలులో తలపెట్టాక, రోకటి పోటుకి వెరచి ఏం లాభం?" అన్నాడు మురారి.

"మరి సంస్కరణల దుష్ఫలితాల ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే ఏం చేయాలి?" అడిగింది సరోజ.

"మీ ప్రశ్నకి నా దగ్గర స్పష్టమైన జవాబు లేదు. కాని వ్యక్తిగతంగా మనం మరింత జాగ్రత్తగా వ్యవహరించడం, అనవసరమైన ఖర్చులు తగ్గించుకోవడం, వీలైతే మరేదైనా ప్రత్యామ్నాయ ఉపాధి వెతుక్కుని ఉండటం లాంటివి చేసుకోవాలి" చెప్పాడు మురారి.

"సర్లెండి! టైం అవుతోంది. త్వరగా భోజనాలు కానిచ్చి, సీట్లలోకి పదండి" అన్నాడు మోహన్.

❄ ❄ ❄

ఆ సాయంత్రం మోహన్‌ని తనగదిలోకి పిలిచారు అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ కేశవరావు. ఆయనకు ఈ మధ్యే బదిలీ అయింది.

ఈయనకు నాతో పనేంటో అని అనుకుంటూ మోహన్ లోపలికి వెళ్లి, "సార్! పిలిచారట" అన్నాడు.

"కూర్చో మోహన్! నీతో మాట్లాడాలి" అంటూ కుర్చీ చూపించాడు. తన బల్లపై ఉన్న ఉత్తరాన్ని మరోసారి చదివి నిట్టూర్చుతూ... "నీకో దుర్వార్తోయ్! ఈ రోజే హెడ్డాఫీసు నుంచి ఉత్తరం వచ్చింది. డిపార్ట్‌మెంట్‌లో ఉన్న అదనపు సిబ్బందిని తొలగిస్తారట. గ్రేడ్ సి స్టెనో ఉండగా, ఇంకో టెంపరరీ స్టెనో ఎందుకు? టెంపరరీ స్టెనో పోస్టును ఎందుకు రద్దు చేయకూడదో తెలియజేయమన్నారు..." చెప్పారు కేశవరావు బాధగా.

మోహన్ నిర్ఘాంతపోయాడు. ఎప్పుడో, ఎవరికో జరుగుతుం దనుకున్న ప్రమాదం తనకే ఎదురయ్యేసరికి, అతడికి నోటమాట రాలేదు.

"దీనికి జవాబు ఏం రాయమంటావు? బహుశా నేనీ ఆఫీసునుంచి రాసే ఆఖరి ఉత్తరం ఇదే అవుతుంది. ఇంటికి వెళ్లి బాగా ఆలోచించుకుని నాకు రేపు చెప్పు" అన్నారు కేశవరావు.

"ఆలోచించుకునేదేముంది సార్! జరిగేది జరగక మానదు. మీకు తోచినట్లుగా రాసేయండి" అన్నాడు మోహన్ నీరసంగా.

ఆ గదిలోంచి నిశ్శబ్దంగా బయటకు వచ్చాడు మోహన్. ఇంటికి ఎలా చేరాడో అతనికే తెలియదు. మనిషి బాగా డీలా పడిపోయాడు. మునుపటి హుషారు లేదు. రాత్రంతా ఆలోచించాడు. కాని ఏం చేయాలో పాలుపోలేదు. రెండు రోజులు శెలవు పెట్టేశాడు. ఎవరితోను ఏమీ మాట్లాడడు. ఎంతసేపూ ఏదో ఆలోచిస్తూ కూర్చుంటాడు. భర్త ప్రవర్తనలో వచ్చిన మార్పును పసిగట్టిన ఉష కారణం తెలుసుకోవాలని ప్రయత్నించింది.

## చెల్లెలి కోసం...

**ఇ**దేదో తెలుగు సినిమా పేరులా వుందనుకునేరు! కాదు. కాజోల్ చెల్లెలు తనీశ కూడా బాలీవుడ్‌లోకి ప్రవేశించనుందనేది అందరికీ తెలిసిన సంగతే కదా! కానీ తనీశ కాజోల్‌లా కాక కాస్త అదోలాంటి పిల్ల లాగుంది. తన మీద తనకున్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో రాజ్‌శ్రీ వంటి వారితో కలిసి పని చేసే అవకాశం చేయి జార్చుకుంది. రాజ్‌శ్రీ వారి చిత్రం అంటే ఎగిరి గంతేసి ఒప్పుకుంటారందరూ. అంత పేరున్న బానర్‌ను అక్క చెప్పినా వినకుండా వదులుకున్న తనీశను చూసి భలే కోపం వచ్చిందట కాజోల్‌కు. తనేమో సిఫారసులు చేసుకుంటుంటే, చెల్లేమో అక్క సిఫారసు చేసిన చిత్రాలను వద్దనటం మామూలు కోపాన్ని తెప్పిస్తుందంటారా? అసలు సినిమాలో నటించటం ప్రారంభించక ముందే ఇలాగుంటే, మరి సక్సెస్ కలిగితే ఎలాగుంటుందో? కరీనకు చెల్లె లనిపించుకుంటుందేమో, నఖరాలు చెయ్యటంలో!

ఎన్.



ఆమెను కసురుకున్నాడు. పిల్లలపైన కూడా అకారణంగా కోపం తెచ్చుకున్నాడు. ఏదో కోల్పోయినవాడిలా ప్రవర్తించసాగాడు మోహన్.

❊ ❊ ❊

మూడోరోజు ఆఫీసుకు వెళ్లగానే, కేశవరావుగారు రిలీవయ్యారని తెలిసింది. ఆయన స్థానంలో మరో వ్యక్తి చేరారు. అప్పటికే మోహన్ పోస్టు రద్దు సంగతి అందరికీ తెలిసిపోయింది. అందరూ సానుభూతితో మాట్లాడారు. ఆఫీసులో ఉన్నాడనే గాని, పని మీద దృష్టి పెట్టలేకపోయాడు మోహన్. అతడి మనసంతా దిగులుతో నిండిపోయింది. రాబోయే అవాంతరం కోసం ఎదురుచూస్తూ, రోజుల్ని ఆందోళనగా గడపసాగాడు.

అభద్రతాభావం మనిషిని ఎంతగా కుంగదీస్తుందో కదా! తన కుటుంబం అంతా వీధిన పడినట్లుగా భావించాడు మోహన్. ఈ విషయమే పదే పదే ఆలోచిస్తూ తీవ్రమైన మనోవేదనకి గురయ్యాడు. తన భర్తలో వచ్చిన మార్పు గురించి అత్తగారికి చెప్పింది ఉష.


ఆ రాత్రి మీనాక్షమ్మ కొడుకుని తన గదిలోకి పిలిచి, "ఏం మోహనా, దిగులుగా ఉంటున్నావట...ఉష చెప్పింది. ఏం సమస్య వచ్చిందిరా? ఎందుకు బేజారైపోతావు? మేమంతా లేమా నీ బాధని పంచుకోవడానికి. అసలు ఏం జరిగిందో చెప్పు..." అని అడిగింది.

అప్పటిదాక బింకంగా ఉన్న మోహన్ ఇక తన బాధను దాచుకోలేకపోయాడు. తన ఉద్యోగం పోవచ్చంటూ... జరిగినదంతా చెప్పాడు.

అంతా విన్న మీనాక్షమ్మ "చూడు నాయనా! నేను పెద్దదాన్ని, తేలికగా తీసుకుంటున్నానని అనుకోకు. నీ ఉద్యోగం ఇంకా పోలేదు కదా, పోవచ్చేమో అనికదా నీ భయం! వెంటనే తీసేయ్యరు కదా. దానికి కొంత సమయం పడుతుంది కదా, ఈ లోపల నువ్వు వేరే ఉద్యోగం వెతుక్కో..." అంది మీనాక్షమ్మ ప్రశాంతంగా.

"ఈ వయసులో నాకు ఉద్యోగం ఎవ రిస్తారమ్మా..." అన్నాడు మోహన్ కొంచెం చిరాగ్గా.

"ఒరేయ్! నీకు ఉపాధి ముఖ్యం. కుటుంబ పోషణకి ఉద్యోగమే అవసరం లేదు కదా! నిన్ను ఉద్యోగం లోంచి తీసేస్తే, మీ ఆఫీసు నుంచి నీకు కొంత డబ్బొస్తుంది. నేను కూడా కొంత ఇస్తాను. దాంతో ఏదైనా వ్యాపారం చేసుకో. అన్నింటికి భగవంతుడే ఉన్నాడు. జరిగేదంతా మన మంచికే అనుకో..." అంది మీనాక్షమ్మ.



తల్లి మాటలతో ఊరడిల్లిన మోహన్, 'అమ్మ కున్నంత నిబ్బరం నాకు లేకపోయిందే' అని అనుకున్నాడు. "చూద్దాంలే" అని తల్లితో అని తన గదిలోకి వెళ్లాడు.



ఓ రెండు నెలలు గడిచాక, మోహన్‌ను తిరిగి కళాసీగా నియమిస్తూ హెడ్డాఫీసు నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇది అతడు ఎంతమాత్రం ఊహించని పరిణామం. ఉద్యోగం నిలిచినందుకు సంతోషించాలో, లేక రివర్షన్‌కు బాధపడాలో అతడికి అర్థం కాలేదు. ఉత్తర్వులు తీసుకుని ఇంటికి చేరాడు.

❊ ❊ ❊

ఇంటికి వచ్చాక, "మీకేదో ఉత్తరం వచ్చింది" అంటూ ఉష ఓ కవరు తెచ్చి మోహన్ చేతిలో పెట్టింది. అది కేశవరావుగారినుంచి వచ్చింది. ఆత్రతగా చించి చదవసాగాడు మోహన్.

"ప్రియమైన మోహన్,

కులాసా అని తలుస్తాను. నేను వెళ్లే ముందు నీ ఫైలు మొత్తం జాగ్రత్తగా చదివాను. నీ కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్స్ అన్నింటిని పరిశీలించాను. నీ నిజాయితీ, పనితీరువట్ల నా నమ్మకం మరింత బలపడింది. అందుకే నీ కేసును సానుభూతితో పరిశీలించమని హెడ్డాఫీసుకు రాశాను. వాస్తవానికి నువ్వు కళాసీవి కదా అందుకని నిన్ను పూర్తిగా ఉద్యోగం లోంచి తీసేయకుండా, పాత స్థానానికే రివర్ట్ చేయమని కోరాను. పైగా చాలా రోజుల్నించి మన వర్క్‌షాపుల్లో కొన్ని ఖాళీలున్న సంగతి నీకు తెలుసు. హోదా తగ్గినా, అసలంటూ ఉద్యోగం నిలబడుతుంది కదా అని ఆలోచించాను. తిరిగి కళాసీగా చేరితే నలుగురూ ఏమనుకుంటారో అని నువ్వు బెంగపడకు. లోకుల గురించి పట్టించుకోకు. శ్రమ చేయడంలో గౌరవం పొందు! సమస్యలు చుట్టుముట్టినప్పుడు, ఒక్కోసారి మనిషి తన సామర్థ్యాన్ని మరచి పోతుంటాడు. అలాంటప్పుడు కంగారు పడకుండా, స్థిమితంగా ఉంటే ఆ సమస్యను అధిగమించే మార్గం కళ్లెదుటే కనిపిస్తుంది. కళాసీగా పనిచేయగల్గినన్ని రోజులు పనిచేయ్ తర్వాత స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసుకో. స్టెనోగా నీకున్న అనుభవాన్ని ఉపయోగించుకుని మరెక్కడైనా ఉద్యోగం చూసుకో. లేదా నువ్వే సొంతంగా ఓ షార్ట్‌హాండ్ కోచింగ్ సెంటర్ పెట్టుకో! నీ శక్తియుక్తులపైన నాకు పూర్తి నమ్మకం ఉంది. నువ్వు విజయం సాధించగలవనే నా విశ్వాసం!

సదా నీ మేలు కోరే...

కేశవరావు,"

ఉత్తరం చదవడం పూర్తి చేసిన మోహన్, కేశవరావుగారి అభిమానానికి మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. తన జీవితంలో సంభవించే మార్పు ఇదేనేమోనని అనుకున్నాడు. ■



## అలర్జెటిక్ హీరో?

ఎవరంటే శారూఖ్ ఖాన్. అతనంటే కొందరు నటులకు చాలా అలర్జీ. వాళ్లు తమ భార్యో, ప్రియురాలో, శారూఖ్‌తో కలిసి నటిస్తామంటే అస్సలొప్పుకోరు. కానీ జరగటం మాత్రం అలాగే జరుగుతోంది. గోవింద, తన గర్ల్ ఫ్రెండ్ రాణీముఖర్జీని శారూఖ్‌తో చెయ్యొద్దంటే వినకుండా పోయిందట. అలాగే అజయ్ దేవగణ్ భార్య కాజోల్, సల్మాన్ ఖాన్ అప్పటి గర్ల్ ఫ్రెండ్ ఐశ్వర్య కూడా వాళ్లు చెప్పిన మాటలు విన కుండా వెళ్లి శారూఖ్‌తో నటించార్ట. అయినా, వారి మగాళ్లకు తీవ్రంగా కోపం వచ్చేటం పనులు, ఆ హీరోయిన్లతో శారూఖ్ ఏం చేశాడో మరి!?

ఎస్.

